REGD. NO. M. 3152

23-1-53 శుక్రవారం

# అధికారప్రాకులాటలో మునిగితేలుతున్న రష్యా

## 'మాస్కో కుట్ర' మర్మం ఏమిటి?

రష్యాలో అధికార ప్రాకులాట అధికమై పోయింది. ప్రభుత్వంపైన, స్టాలిన్ పైనా కమ్యూనిస్టులపైన కూడా అవిశ్వాసం, అనుమానం హెచ్చయింది. దీనిపర్యవసానంగా నేతనాయకులు ఏదో ఒకవిధంగా హత్యగావింపబడడం అది ఎవరిచేత్తోనో జరిగి విచారణలంటూ సాగించి కొందరిని కఠినంగా శిక్షించిన తరుణంలో భయోత్పాతాలను కలిగించడం రష్యాలో సర్వసామాన్యమైపోయింది.

నిరంకుశత్వం పీఠం వేసుకొని కూర్చొని వున్న చోట న్యాయమైన మార్గాల ప్రభుత్వం గాని వ్యక్తులుగాని మారేటప్పటికాలం, అతివేగముగా ఇలాంటివి జరగడం సహజమని యిదివరలో ఫ్రాన్సు, బ్రిటన్ లాంటి దేశాల చరిత్రే గాదు, నేడు రష్యా పాశ్చాత్యంగూడా రుజువు చేస్తున్నది.

రష్యా కమ్యూనిస్టుపార్టీ ప్రముఖుడైన ఏ. ఏ. ఝదనోవ్ క్యాన్సరు వ్యాధిచేత అతనిని పరీక్షించిన డాక్టర్లు, వున్నజబ్బు కాకుండా వేరొకజబ్బుని చెప్పి మందుపుచ్చి అతనిచావుకు కారకులయ్యారని, వారు 'డాక్టర్ల ముసుగులో

కొరవ 6 వ పేజీలో

ESTD: 1930

జమీన్ రైతు

THE ZAMIN RYOT. NELLORE.

2 అణాలు

| సంపుటి 25 | మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు<br>సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 4 |
|---|---|---|



అరవసారి కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నుకోబడి అఖండగౌరవాన్ని పొందిన నెహ్రూజీ

# హైదరాబాద్ కాంగ్రెస్ మహాసభల విశేషాలు

వివిధ వసతులలోను, అలంకారాలలోను లోగడ జరిగిన ఏ కాంగ్రెస్ కు ఎంతమాత్రం తీసి పోలేదుగదా, ఒకవిధంగా మించిపోయిందనిపించు చున్నప్పటికీ హైదరాబాదు కాంగ్రెస్ అరవ పారి తరువాత, ఏడవసారి దాంపత్యసౌఖ్యం లభించినట్లుండినది. వైశాల్యంలోను, రమణీయ మైన ప్రకృతి సౌందర్యంలోను కాంగ్రెస్ మైదానం అతిగంభీరమై, సర్వాలంకారాల సంభరి తమై తెలతెలవి విద్యుద్దీపములలో, వందల కొలది మోటారు కార్లతోనూ విలసితమై, అరు దేలమండి కాలికి బలపంకట్టుకొని మొదటిసారి కాంగ్రెస్ రూపురేఖావిలాసాలను చూడడానికి విశాలగొడ్డి క్రయాణాలు చేసే వాసల్ నగరను చేరుకొన్న పెలగొడ్డి అమాయకపు, పౌరాణిక పు- ఒకవిధంగా మాస్తే నిజమైన భక్తజలు

> టాండన్ రాకపోవడం- పాటిల్ అలిగిపోవడం- పంతులు మాట్లాడకపోవడం- వినోబా సందేశాన్ని గూడా పంపకపోవడం- గాంధేయులు తొంగి కూడా చూడకపోవడం కొరతగా వుండినది

కాంగ్రెసు ధనవంతుల సంస్థే గాని, పేదవారికి అంతగా తావులేదు, కూడ చెల్లంగుండా ఒంటె యిగా దూరమవ్వాని (ఖైబిల్లో చెప్పినట్లు) కాంగ్రెస్ ఎన్నికద్వారంగుండా మా మా లు పేదప్రజలకు ఎంతమాత్రం అవకాశం లేదని మరోకమారు చాటింది.

అచ్చటకేరిన కొలదిమంది ప్రముఖ నాయకులతో పేరుగాయని వుత్సాహాతిరేకాన్ని ప్రదర్శించగలిగింది సెహ్రూ ఒక్కరే. కాని ఆయనకుగూడా చుట్టుప్రక్కల ఒక్కసారి చక్కబెట్టుటకు విర్మాణమన్యాయైన డెలిగేట్ల ఆరవ రాలు నిప్పుపాను, జాగ్రత్తను కలిగించ వేటాయి.

ఇక చూడవచ్చిన జనం, కేవలం తిరునాళ్లకు ప్రజలంటే అంత ఆసక్తియో- కొత్త అనిపించుకోదు. నెహ్రూను చూడడమే వారి మొదటి, కడపటి కోర్కె. జనసమూహాన్ని సందర్శించడం, రంగులరాట్నాల సమీపంలో విహరించడం, దూళి దుమ్ముకట్టిన మిఠాయీలు పిల్లలకు కొని ఆరగించడం, మట్టి బొమ్మలయొద్ద జనసమ్మర్దం కాళ్ళు తొక్కుతూ తమతమ గెలుపులకు జాడ కొనడం- యిదే వారు చేసినపని. అందువల్ల ప్రేక్షకులకోసం నిర్మించబడ్డ అతి విశాలమైన మెరుకలబడిన కంచెల్లలో ఒక్క కాలికూడా వాలలేదు.

ఇక యింటికి వెంటాయా పైకంతున హెచ్చు బాదుగలతో ఏర్పాటు చేయబడ్డ పైజాం పాక్ పిల్చింది కట్టడాలు సగానికిపైగా ఖాళీగా వుండి పోయాయి.

అసహ్యపడేటంత చాలయెత్తుగాను, రమ్యంగాను లక్షలమంది ప్రేక్షకులకు కనపడేట్టుగాను, వందమంది ప్రముఖులు ఆసీనులగుటకు వీలుండు

**శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య**
(నెల్లూరుజిల్లా కాంగ్రెస్ కార్యదర్శి)

నట్లుగాను ఏర్పరచబడింది. వందలకొలది వలంటీర్లు కాంగ్రెస్ ఏర్పాట్లను చూస్తుండగా, పోలీస్ సహాయం లేకుండా తప్పించిగాదు. వాలంటీర్ దళాలు కనుపిస్తున్నా అవుసే ప్రధానంగా భావించినట్టు అందరికి కనుపడ్డది. కేయి, అయిదువందల రూపాయల టిక్కెట్లు కొన్న వారిలో హెచ్చురుండి ఆకాడిమంచి హైదరాబాదు చిల్లర కర్జీవ్యాపారాన్ని గుత్తగొన్న శిధియావార్ గుజరాతీయులు.

భోజన ఫలహారాలు చక్కగా జరిగి పోయాయి. మహారాష్ట్రులకు, ఆంధ్రులకు మహమ్మదీయులకు సరిపోయే రుచులతో సమ్మిళితమై, ఏ ఒక్కరికీగూడా పూర్తి తృప్తిని కల్గించలేదు. ఒక్కపర్యాయమే వెయ్యమంది భుజించగల ఏర్పాట్లు చక్కగా చేయబడ్డందుకు అహ్వానసంఘాన్ని అభినందించక తప్పదు. డెలిగేట్లకు, ప్రేక్షకులకు అమర్చిన నివాసాలపై తన్నుగూడా ఆవరించివందున చలి అంతబాధాకరంగా కనుపడలేదు. సాయంకాలమయ్యేసరికి గోల్కొండ కోటగోడల పాడుపడినవీధులు మానిపోయిన కీర్తి ప్రతిష్టలను జ్ఞప్తికి తెస్తూ కలిమిలేములు కాలచక్రమని, పెద్దలార్జించిన పేరుప్రతిష్టలు స్వయంకృషి లేకయే చిరకాల ముండవని కాంగ్రెస్ సంస్థకుగూడ గొప్పగుణపాఠాన్ని నేర్పుతున్నట్లగుపడినవి.

ముఖ్యమంత్రి పదవులను తెలుగువారు గూడా నిర్వహించగలరని నిరూపించదలచుకున్న హైదరాబాదు ముఖ్యమంత్రి రామకృష్ణరావు, రామాయణశాస్త్రిలకు రాజకీయాలకు అంత తారతమ్యముండనవసరంలేదని చక్కగా నిరూపించదలచుకున్న ఆహ్వానసంఘాధ్యక్షుడు రామానందతీర్థ, కాంగ్రెసును చూడవచ్చిన వేలకొలది ప్రజలను తమనిరాడంబరత్వం చేత, కార్యదీక్షత చేత చక్కగా ఆకర్షించగలిగారు.

కాంగ్రెసు సభాసమయంలో అప్పుడప్పుడు వినబడుతుండిన అధ్యక్షుని కప్పులున్నులు విరిసేక సేవకు కొంత వింతగావుండినా, అలవాటుపడ్డ మన పత్రికలకు ఒక విధంగా ఆనందకరంగానే వుండినది. అంతమాత్రంచేతనే అది బానిసలక్షణమనుకోలేను.

అందరనుకున్నట్లు ఈ కాంగ్రెస్ సముద్రమథనంలోనుండి వెలిన ముఖ్య విషయం

● 6 వ పేజీలో


# విశాలాంధ్రలో ఆబాలగోపాలాన్ని ఆనందింపజేస్తున్న అద్భుతచిత్రం




★ నేడే చూడండి నెల్లూరు శ్రీ వినాయకలో ★

# రంగా, కాంగ్రెస్‌కలయిక ఎంతవరకుసాధ్యం?

## ఐక్యతాప్రసక్తి వచ్చేసరికి మునుపటి ముఠాతత్వాలు తలెత్తాయా?

ఢిల్లీలో శరవేగంతో సాగిన ఆచార్యరంగా, కాంగ్రెస్ ఐక్యతాకృషి, ఆంధ్ర కాంగ్రెస్ నాయకుల చేతులలోకి వచ్చేటప్పటికి చల్లబడిపోయింది. ఇంతవరకు రంగాగారు కాంగ్రెస్‌లోకి తిరిగివస్తే తాను తప్పుకోగలనని, ఆయన కోరితే తాను కార్యదర్శిగా వుండగలనని పలుసార్లు ప్రకటించిన సంజీవరెడ్డిగారు అవసరమైన ఈ సమయంలో మౌనం వహించడంలో, అది ఆయన అస్వతంత్రతయినా అయివుండాలె, లేక ఐక్యత ఆయనకు యిష్టంలేకుండా అయినా వుంటాలి అని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

ఏమైనా, రంగాగారు తిరుగా చేరుతారనేసరికి, ఇప్పటి రాష్ట్రకాంగ్రెస్ వర్గంలో కొంత కలవరం కలిగినట్టు కనబడుతుంది. రేపువచ్చే ఆంధ్ర ప్రభుత్వంలో పోటీవుంటుందనే అభిప్రాయంగూడా వుండవచ్చు. ఈ ఆలోచనలతో ఐక్యతాకృషికి కొంత భంగం కలిగింది. అల్లూరు సత్యనారాయణగారిని కార్యదర్శిగా నియమించడంతో అది మరీ బలపడుతున్నది.

కాగా రోజు తిరిగా రంగాగారిని కాంగ్రెస్‌లో కలిపే ఏర్పాటులనుగూర్చి వదంతులెన్నో వింటున్నాము. కాని ఫలితమ్మాత్రం యింతవరకు అయినట్టులేదు. హైకమాండుకుమాత్రం ఆంధ్ర దేశపు ముఖ్యరాష్ట్రాలలోని చీలికలను ఏకం చేయాలనే సంకల్పం తీవ్రంగావుంది. అందులో ముఖ్యంగా ఆంధ్రవిషయం వారికి మరీ పట్టుదలగావుంది. అందువల్లనే ఆంధ్రరాష్ట్ర నిర్మాణంలో ఆలస్యానికిగూడా కారణమని మనమూహించవచ్చు. కమ్యూనిస్టుల బెడద ఆంధ్రదేశంలో వున్నంత ఎక్కువ మరెక్కడా లేదు. మొన్నటి ఎన్నికలలో రంగా—కాంగ్రెసు—ప్రకాశం పక్షాల చీలికలవల్లనే ఆంధ్రదేశంలో కమ్యూనిస్టుల విజయం కలిగిం

### సత్యంగారి సంహా నక అభిప్రాయం?

దని, కావున తిరుగా యీచీలికలు ఏకంకాక పోతే ఆంధ్రదేశానికి ముప్పుతప్పదని అందరూ ఆలోచిస్తున్న విషయమే.

ఆంధ్రదేశంలో శాసనసభ 140 స్థానాలలో కాంగ్రెస్ 40 స్థానాలు ఆక్రమించుకుంటే, కమ్యూనిస్టులు 41 స్థానాలలో వున్నారనేది గమనించవలసిన విషయం. ఈ కారణం వల్లనే హైకమాండు ఆంధ్రదేశంలో కాంగ్రెస్ నుండి చీలిన అన్ని పక్షాలను ఏకం చేయవలెననే సంకల్పంలో కృషిచేస్తున్నది.

ప్రకాశం కొరకరాని కొయ్య కాబట్టి ముందు రంగాగారిపక్షాన్ని కలపడానికి పూనుకున్నారు. అసలు కృషికార్‌లోక్ పార్టీ మద్రాసు మంత్రాంగం ఏర్పడడానికి, మధ్యలో వచ్చిన అవాంతరాలను తప్పించడానికి సహాయపడుతున్నది కాబట్టి, అది ప్రత్యేకంగా కలవకున్నా కాంగ్రెస్ మంత్రివర్గం విచ్ఛిన్నం గాకుండా సహకరిస్తుండినది. కావునదే ఈవిధమైన సహకారం గాకుండా, కాంగ్రెస్‌లో విలీనమై పోవడానికే హైకమాండు కృషిచేస్తున్నది.

ఇప్పటివరకు ఆంధ్రకాంగ్రెసు అధ్యక్షులు గూడా యీ కలయికకు ఎంతో ఆమోదాన్ని కనపరుస్తూ వుండినారు. చివరఘట్టంలోచూస్తే ఆంధ్రకాంగ్రెసు అంతర్ముఖంగా వున్నదా అని అనుమానించవలసి వస్తున్నది. మొన్న రంగాగారు ఢిల్లీనుంచి హైకమాండుతో సంప్రదించి వస్తారని, ఇక్కడ ఆంధ్రకాంగ్రెసు, రంగాగారు సంప్రదించుకుని ఐక్యకృషి చేస్తారని అందరూ అనుకున్నారు. 9 తేది రంగాగారు ఢిల్లీనుంచి వచ్చారు. సంజీవరెడ్డిగారు, రంగా

### సంజీవరెడ్డిగారి అస్వతంత్రత

గారు కలుసుకున్నారు. తర్వాత ఏంజరిగింది పైకి ఏమి తెలియడంలేదు. కాని రంగాగారితో సంప్రదించిన తర్వాత కార్యదర్శిని నియమి

దీనికి కారణాలు - ఆంధ్రరాష్ట్ర అవతరణ, ప్రత్యేక మంత్రివర్గనిర్మాణం, ఎన్నికలు, ఏవో గ్రూపులు మంత్రిత్వాలు పంచుకోవాలె అనే

**ఆంధ్రరాజకీయాలు**
★
మా రాజకీయ పరిశీలకుడు

మిస్తారని, హైదరాబాదు కాంగ్రెసు లోపలనే కలయిక కృషి పూర్తి అవుతుందని, రంగాగారుగూడా హైదరాబాదు కాంగ్రెసుకు వస్తారని అనుకున్నారు. అట్టిదేమి జరక్క పోవడాన్ని బట్టిచూస్తే, ఈ కలయిక కృషి కొంత వెనకబడ్డదనే భావించవలసి వున్నది. తిరుగా ముఠాతత్వాలు ప్రేరేపణ అవుతున్నట్టు ద్యోతక మవుతున్నది.

వూహాలు కొన్ని మరల భావాలలో ప్రవేశించి పనిచేయడమే యిందుకు కారణంగా వుంటుంది. ఇదివరకు ఇలాంటి వ్యవహారాలకే వూహాల్లో చేరిపోవడంవల్ల సంజీవరెడ్డిగారు తన వ్యక్తిగత అభిప్రాయాలతోనే వ్యవహరిస్తా వచ్చారు, ప్రకటనలు చేస్తూవచ్చారు.

ఇప్పుడాలా కాకుండా కొనకటి మంత్రిత్వం కంలోని ఈ వ్యక్తులందరు సమావేశమై తీర్మానించవలసినట్లు ఏర్పడుతున్నది. ఈ కారణం వల్లనే, రంగాగారి పక్షంకలిస్తే ఎట్లావుంటుంది? ప్రకాశంగారిని కలుపుకుంటే ఎట్లావుంటుంది? అనే వూహాలు బయలుదేరి వుండవచ్చు. ఈ అన్ని వూహాలు సరిపడనిదే రంగాగారిపక్షం కలయిక సాధ్యంగాదేమో!

కాని ఈదఫా రంగాగారు రాష్ట్రకాంగ్రెస్‌లో ఏ పదవిగాని అంగీకరించబోవడం లేదని తెలుస్తున్నది. వారి వర్గంవారు మాత్రం వుండవచ్చు. అలాంటి పరిస్థితులలో సంజీవరెడ్డిగారు గాని, వారివర్గంవారుగాని వెనుకపొందులు చూడవలసిన అవసరం ఏమీ కనుపించదు.

● తరువాయి 8 వ పేజీలో





డిస్ట్రిబ్యూటర్సు:
ఆంధ్ర: ప్రీమియర్ ఫిలిమ్స్, సీడెడ్: నవయుగఫిలిమ్స్, నైజామ్సు: ప్రీమియర్ పిక్చర్సు
మైసూరు: చక్రమియా టాకీ డిస్ట్రిబ్యూటర్సు,
వివరములకు: భాస్కర్ ప్రొడక్షన్సు, మద్రాసు-17

## వెంకటరంగయ్య

(6 వ పేజీ తరువాయి)

వుంటాయి కాబట్టి రాష్ట్రం ఏర్పడినందువల్ల అక్కడ ఎక్కువ అభివృద్ధి వుండగలదని ఆశించవీలులేదని, కేంద్రప్రభుత్వ వుద్యోగాల విషయంలో కూడా అంతేనని, వెంకటరంగయ్యగారు అన్నారు.

నేటి స్థితిలో కావలసింది ఐక్యత గాని, భాషాప్రయుక్త రాష్ట్ర విభజన కాదని, వెంకటరంగయ్యగారు వుద్ఘాటించారు.

ఆంధ్ర రాజధానినిగూర్చి మాట్లాడుతూ విశాలాంధ్ర ఏర్పడితే హైదరాబాద్ నగరం బాగుంటుందని, యిప్పుడు 10, 15 కోట్లు రాజధాని నిర్మాణం మీద వ్యయపరచడం అభిలషణీయం కాదని, తాత్కాలికంగా మద్రాసులో వుండాలని, మద్రాసుపై తమిళులకెంత హక్కు వుందో, ఆంధ్రులకు అంతే వుందని. యిప్పుడున్న జిల్లాలతోనే ఆంధ్రరాష్ట్రమేర్పడి శాశ్వత రాజధాని ఏర్పరచుకోదలచినట్లైతే, సాంస్కృతిక విధానం, కావలసినన్ని భవనాలు, పుష్కలంగా విద్యుత్తు, నీళ్లు, అన్నిటికి మించి యిటు సర్కార్లకు, అటు రాయలసీమకు మధ్యగావున్న నెల్లూరు పట్టణం తగివుంటుందని వుద్ఘాటించారు.

హైకోర్టు, గవర్నరు వుమ్మడిగా వుండాలని, పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాత్రం ప్రత్యేకంగా వుండాలని వెంకటరంగయ్యగారు సూచించారు.

కార్యదర్శి పి. వి. రమణారెడ్డిగారి వందన సమర్పణతో సభ ముగిసింది. —మా. వి.

## ముఖ్యవార్తలు

(8 వ పేజీ తరువాయి)

బడిదారీ విధానం, అటు కమ్యూనిజంకు మధ్య మార్గంగా దీనికి మంచి భవిష్యత్తు వుంటుంది.

\+ + +

జనవరి 25 తేది విరమిస్తున్న సుప్రీంకోర్టు జడ్జి ఎస్. చంద్రశేఖర అయ్యర్ స్థానే, మద్రాసు హైకోర్టుజడ్జి పి. సత్యనారాయణరావుగారు నియమింపబడవచ్చునని తెలుస్తున్నది. సత్యనారాయణగారు ఆంధ్రులు.

\+ + +

జర్మన్లు తిరుగా అధికారం హస్తగతం చేసుకొనేందుకు కుట్రపన్నారని, కొందరు ముఖ్యులు అరెస్టు గావించబడ్డారు.

\+ + +

జనరల్ నగీబ్ ప్రభుత్వమును కూలద్రోయుటకు జరిగిన కుట్రకు సంబంధించి కొందరు మిలిటరీ అధికార్లు, మరికొందరు యితర నాయకులు అరెస్టు గావించబడ్డారు. ఈజిప్టులోని అన్ని రాజకీయపార్టీలను నిషేధించారు. మరొక ఆరు మాసాలకు ప్రధాని నగీబ్ కు విశేషాధికారాలు యివ్వబడ్డాయి.


\+ + +

గంగాసాగర్ వుత్సవానికిపోయి కలకత్తాకు తిరిగి వస్తున్న 38 మంది ప్రయాణీకులతో కూడిన పడవ మునిగిపోవడంతో 29 మంది మరణించారు.

\+ + +

అమెరికా 34 వ అధ్యక్షుడుగా ఐసెన్‌హోవర్ 20 తేది అధికారం స్వీకరించారు.

———



Edited, Printed and Published by N. Sree Ramamurthy, at the Zamin Ryot Power Press, 179 Thipparajuvari St, Nellore.